# దేవాలయానికి పోటెత్తిన భక్తులు



**అమీన్ పూర్, సెప్టెంబర్ 8 (సిరి న్యూస్) :** అమీన్ పూర్ మున్సిపాలిటీ పరిధిలోని బీరంగూడ శ్రీ భ్రమరాంబ సహిత మల్లికార్జున స్వామి దేవాలయం ఈరోజు ఉదయం నుండి భక్తులతో కిటకిటలాడింది. నిన్న సంపూర్ణ చంద్రగ్రహణం కారణంగ మధ్యాహ్నం నుండి ఆలయాన్ని మూసివేశారు, ఈరోజు ఉదయం ఆలయ సంప్రోక్షణ అనంతరం రుద్రాభిషేకాలు వంటి ప్రత్యేక పూజలు, చేశాక ఆలయం తెరిచి పూజా కార్యక్రమాలు నిర్వహించగ భక్తులు బారి సంఖ్యలో హాజరై స్వామి వారికి అభిషేకాలు, పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ చైర్మన్ సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండ అన్ని సౌకర్యాలు ఏర్పాట్లు చేశామని, గుడికి వచ్చిన భక్తులందరూ పూజానంతరం తీర్థ ప్రసాదాలు తీసుకొని వెళ్లాలని కోరారు. ఆలయ ప్రధాన అర్చకులు ప్రహ్లాద శర్మ మాట్లాడుతూ శ్రీశైల మల్లికార్జున స్వామి ఆలయానికి సమానంగా భావించే ఈ బీరంగూడ దేవస్థానంలో నిన్న రాత్రి సంపూర్ణ చంద్రగ్రహణం తర్వాత ఈరోజు శివునికి ఇష్టమైన సోమవారం ఉండడంతో భక్తులు ఆలయానికి పోటెత్తారని, ఈరోజు ప్రత్యేకమైన రుద్రాభిషేకం, సంప్రోక్షణ పూజలు నిర్వహించగ భక్తులు భారీగా తరలి వచ్చి స్వామివారి కటాక్షానికి పాత్రులయ్యారని తెలిపారు.ఈ కార్యక్రమంలో అర్చక బృందం, పాలకమండ సభ్యులు, దండు రమేష్ యాదవ్, మల్లేష్ యాదవ్‌తో పాటు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# అనర్హులకు ఇందిరమ్మ ఇల్లు

- నిజమైన లబ్ధిదారులకు మొండి చెయ్యి
- సారు మేము పేదవాళ్ళకు ఇచ్చే ఇండ్లకు అర్హులము కామా
- ఇల్లు ఉన్నవారికి ఇందిరమ్మ ఇల్లు ఇస్తారా
- పెన్షన్ కుడా నాకు రాయలేరు
- ఒంటరి మహిళ గుండె గళ్ళ నర్సమ్మ ఆవేదన



**అందోల్ సెప్టెంబర్ 8 (సిరి న్యూస్) :** ఆందోల్ మండలం చింతకుంట గ్రామానికి చెందిన ఎస్సీ మాదిగ కులానికి చెందిన గుండె గళ్ళ నర్సమ్మ 32 సంవత్సరాలు, ఒక కూతురు ఎనిమిది సంవత్సరాలు, నర్సమ్మ భర్త చనిపోయి నాలుగు సంవత్సరాలయింది. కూలి పని చేసుకుంటూ కూతుర్ని పోషించుకుంటుంది. ఇల్లు లేక చాలా ఇబ్బందిలో ఉన్నానని ఆమె అన్నారు. ఇల్లు ఉన్నవారికే ఇందిరమ్మ ఇల్లు వచ్చాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులకు అడుగుతే పుట్టుకో మాట చెప్పి మబ్బు పెడుతున్నారు . కాంగ్రెస్ ప్రభుత్వం ఓటేస్తే మీకు ఇల్లు ఇస్తామని చెప్పిన నాయకులే ఇప్పుడు ముఖం చాటేస్తున్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో మా ఇండ్ల ముందుకు వచ్చి ఓట్లు ఎలా అడుగుతారో చూస్తామని గుండె గల్ల నర్సమ్మ అన్నారు.

# రహదారిపై ఆటో బోల్తా

- మట్టి కుప్పలతో ప్రమాదాలు



**హత్నూర, సెప్టెంబర్ 8 (సిరి న్యూస్) :** సంగారెడ్డి నుండి నర్సాపూర్ వెళ్లే ప్రధాన రహదారిపై మట్టితో ముడిపడిన మట్టి కుప్పల కారణంగా ముమ్మందు దూసుకొచ్చిన ఆటో బోల్తా పడింది. ఈ దురదృష్టకర ఘటనలో ఇద్దరు వ్యక్తులకు గాయాలు అయ్యాయి. ఈ సంఘటన సోమవారం హత్నూర మండలం దౌల్తాబాద్ గ్రామ సమీపంలో ఉన్న కింగ్స్ దాబా , అతిధి హోటల్ ల సమీ పంలో చోటుచేసుకుంది. ప్రాంత వాసుల కథనం ప్రకారం, రోడ్డుకు అనుకోని ఇరు పక్కన మట్టి కుప్పలు అక్రమంగా నిలిపి వదిలేసినట్టుగా ఉండటం వల్ల జాగ్రత్తగా వాహ న ప్రయాణం చేస్తున్న వారు ప్రమాదానికి గురవుతున్నారని తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రమాద కారణంగా ఇక్కడ తరచుగా ద్విచక్ర వాహనాలకు కూడా ప్రమా దాలు సంభవిస్తున్నాయని అన్నారు. సంబంధిత అధికారులు వెంటనే మట్టి కుప్పల్ని రోడ్డు నుంచి తొలగించి సరైన నియంత్రణ చర్యలు చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఈ ఘటనపై స్థానికులు స్పందించి గాయపడ్డ వ్యక్తులను ఆసుపత్రికి తరలించారు. స్థానిక ప్రజలు వెంటనే ప్రమాద నివారణ చర్యలు తీసుకోవాలని అధికారులను విజ్ఞప్తి చేస్తున్నారు.

# రేషన్ షాపులో పురుగుల బియ్యం పంపిణీ



**ఆందోల్ సెప్టెంబర్ 8 (సిరి న్యూస్) :** అందోల్ మండలం అల్మాయిపేట్ గ్రామంలో రేషన్ బియ్యం లో పురుగులు ఉన్నాయని గ్రామస్తులు రేషన్ షాప్ డీలర్లు నిలదీయడంతో గోదాం నుండి అలా వచ్చాయి, నేను పండించిన పంట కాదు అని ప్రజల మీద ఆగ్రహం వ్యక్తం చేసిన సదరు డీలర్, బియ్యం ముక్కిపోయిన వాసన వస్తుందని ఎలా తినాలని గ్రామస్తులు వాపోయారు. అవి మాకు వద్దు వెనక్కి పంపించేయండి గ్రామస్తులు ఆందోళనకు దిగినా కూడా రేషన్ షాప్ డీలర్ దత్తు మీ ఇష్టం ఉంటే తీసుకోండి లేదంటే నేనేం చేయలేను అని చేతులెత్తేసారు. సంబంధిత ఎమ్మార్వో కు ఫిర్యాదు చేస్తామన్న ఎవరికి చెప్తే నాకేమిటి అక్కడ నుండి వచ్చిన బియ్యాన్ని మాత్రమే పంపిణీ చేస్తున్నాను అని చెప్పేడంతో ఎవరు బియ్యం తీసుకోకుండా వెనక్కి వెళ్లిపోయారని అధికారులు ఏం చేస్తున్నారు అని ప్రజలు రేషన్ డీలర్ దత్తు పై ఆగ్రహం వ్యక్తం చేశారు.

# క్రీడలపై ఆసక్తి పెంపొందించుకోవాలి

- పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి
- ఘనంగా ముగిసిన పటాన్చెరు మండల స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడోత్సవాలు
- రాష్ట్ర స్థాయి ఎస్ జి ఎఫ్ క్రీడల నిర్వహణకు కసరత్తు



**పటాన్ చెరు, సెప్టెంబర్ 8 (సిరి న్యూస్) :** పాఠశాల స్థాయి నుండి క్రీడలపై ఆసక్తి పెంపొందించేలా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థులకు సంపూర్ణ సహకారం అందించాలని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్ చెరు డివిజన్ పరిధిలోని మైత్రి మైదానంలో ఏర్పాటు చేసిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పటాన్ చెరు మండల స్థాయి క్రీడోత్సవాల ముగింపు కార్యక్రమం సోమవారం సాయంత్రం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అండర్ 14, అండర్ 17 కోకో, వాలీబాల్, కబడ్డీ పోటీలలో విజేతలుగా నిలిచిన జట్లకు బహుమతులు అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... క్రీడల ద్వారా శారీరక దారుఢ్యం, మానసిక ఉల్లాసంతో పాటు భవిష్యత్తులో ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడంలో ఉపయోగపడతాయని తెలిపారు. పటాన్ చెరు నియోజకవర్గంలో ఏడాది పొడవునా వివిధ అంశాల్లో క్రీడా పోటీలు నిర్వహిస్తూ విద్యార్థుల్లో, యువకుల్లో క్రీడా స్ఫూర్తిని పెంపొందిస్తున్నామని తెలిపారు. పటాన్ చెరు కేంద్రంగా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహించేందుకు కసరత్తు చేస్తున్నామని తెలిపారు. ఇప్పటికీ రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్టు తెలిపారు. పటాన్ చెరు నియోజకవర్గం నుండి జిల్లా స్థాయిలో పోటీ పడే క్రీడాకారులకు ట్రాక్ సూట్లు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్య శాఖ అధికారి నాగేశ్వర్ నాయక్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నరసింహా రెడ్డి, ఎస్ జి ఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, గౌసుద్దీన్ వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# రాజకీయ పార్టీల సమావేశం



**హత్నూర, సెప్టెంబర్ 8 (సిరి న్యూస్) :** మండల ప్రజా పరిషత్ హత్నూర లో ఆయా రాజకీయ పార్టీల నాయకుల సమావేశం నిర్వహించారు. సోమవారం ఎంపీడీవో శంకర్ వివరిస్తూ 38 గ్రామాలకు 16 గ్రామ పంచాయతీ పరిధిలో 81 పోలింగ్ బూతులు ఏర్పాట్లు చేసినట్లు వివరించారు.మండల వ్యాప్తంగా 42894 ఓట్లు నమోదు అయినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ రామ్ చంద్ర రెడ్డి, బి జె పి నాగప్రభు గౌడ్, ఎం పీ ఓ యూసుఫ్ పాల్గొన్నారు.

Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.